గురువారం
12మార్చి 2026
సంపుటి: 02 సంచిక:352
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

## గూగుల్ ఏఐ హబ్ మీద కోర్టుకెళ్లడం రాష్ట్రాభివృద్ధికి వ్యతిరేకం

యువత, రాష్ట్ర భవిష్యత్తు మీద మీకెందుకు విద్వేషం?

జగన్‌పై మంత్రి నారా లోకేశ్ ధ్వజం



2 లో

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం

తెలుగులో ప్రమాణం చేసి అందరినీ ఆశ్చర్యపరిచిన శుక్లా

ప్రమాణం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్

కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు

ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం



2 లో

# అప్పులే ఆధారం

- చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారంటూ ప్రచారం
- ఉప ప్రధాని అవుతారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు
- ఈ వార్తలపై తనదైన శైలిలో స్పందించిన వైఎస్ జగన్
- రాష్ట్ర ప్రజలే భరించలేకపోతున్నారు.. దేశం ఏం భరిస్తుంది? అంటూ ఎద్దేవా



తాడేపల్లి (అమరావతి) , చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి రాబడులు తగ్గాయని వైఎస్.జగన్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ .... రాష్ట్ర ఆదాయం తగ్గింది.. అప్పులు పెరిగాయి... తాను చెప్పిన విషయాలనే కాగ్ రిపోర్టు చెప్పింది అని అన్నారు. 2023-2024లో ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.2,36,486 కోట్లు అని తెలిపారు. 2023-2024లో రాబడులు రూ.1,70,767 కోట్లు, చంద్రబాబు వచ్చాక తొలి ఏడాది ఖర్చు రూ.2,49,906 కోట్లు అని, రాబడులు రూ.1,68,024 కోట్లు మాత్రమేనన్నారు. చంద్రబాబు హయాంలో రెవిన్యూ లోటు రూ.60,285కోట్లు అని అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గింది, ఖర్చులు పెరిగాయని విమర్శించారు. సిఎం చంద్రబాబు వచ్చాక రెవిన్యూ లోటు 56 శాతం పెరిగిందన్నారు. రాబడులు తగ్గాయని, ద్రవ్య లోటు 30 శాతం పెరిగిందని తెలిపారు. కోవిడ్ ఉన్నా.. ఆదాయాలు తగ్గినా తాము హామీలు నెరవేర్చామని కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారిందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి

వివరాలు2లో..

## బంగాళాఖాతంలో ఆవర్తనం ..

కోస్తాంధ్రలో నేడు, రేపు వర్షాలు



2 లో

## 13న పట్టాలెక్కనున్న 'అమృత్ భారత్'



2 లో

## ఇక యూఎస్ ఐటీ, బ్యాంకులే టార్గెట్



2 లో

వీటికి ఆయా దేశాల్లో ప్రజలు 1కి.మీ దూరంలో ఉండాలి

హెచ్చరించిన ఇరాన్

దుబాయ్ ఎయిర్‌పోర్టు సమీపంలో డ్రోన్ దాడి

నలుగురికి గాయాలు, వీరిలో ఒకరు భారతీయుడు

## థాయ్‌లాండ్ కార్గోషిప్‌పై క్షిపణిదాడి!

హోర్ముజ్ జలసంధి గుండా భారత్‌కు వస్తున్న ఇంధన నౌక- ఒమన్ తీర ప్రాంతం సమీపంలో మయూరీనారీని ఢీకొన్న ఇరాన్ ప్రాజెక్టైల్ - నౌక కింది భాగంలో భారీ రంధ్రం

22 మందిని కాపాడిన నేవీ- మరో ముగ్గురు గల్లంతు



టెహ్రాన్, మార్చి 11: మధ్య ఆసియా దేశాల్లో గత 12 రోజులుగా వైమానిక, డ్రోన్లు, క్షిపణుల దాడులు తీవ్రంగా జరుగుతున్నయి. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న థాయ్‌లాండ్ కార్గోషిప్‌పై క్షిపణి దాడి జరిగింది. ఒమన్ తీర ప్రాంతం సమీపంలో కార్గోషిప్ మయూరీ నారీని ఇరాన్ ప్రాజెక్టైల్ ఢీకొన్నట్టు థాయ్ అధికారులు తెలిపారు. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న థాయ్‌లాండ్ కార్గోషిప్‌పై క్షిపణి దాడి చేసింది.నౌక కింది భాగంలో భారీ గొయ్యి ఏర్పడడమే కాకుండా, నౌక నుంచి భారీ పొగలు ఎగిసిపడ్డాయి. అప్రమత్తమైన థాయ్‌లాండ్ నేవీ, అంతర్జాతీయ తీరప్రాంత అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ప్రొజక్టైల్ దాడితో నౌకలో మంటలు చెలరేగి సగభాగం కాలిపోయిందని, 20 మంది సిబ్బందిని రెస్క్యూ టీమ్ కాపాడారు. మరో ముగ్గురు ఓడలోనే చిక్కుకుపోయారని తెలుస్తోందిమయూరీ నారీ ఇంధన నౌక గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు వస్తుండగా ఈదాడి జరిగింది. మరో రెండు నౌకలు కూడా భద్రతా కారణాలతో హోర్ముజ్ జలసంధిలో చిక్కుకుపోయినట్టు తెలుస్తోంది. ఆయిల్ టాంకర్ల కదలికలను అడ్డుకునేందుకు హోర్ముజ్ జలసంధిని ఇరాన్ బ్లాక్ చేసింది. దీంతో క్రూడాయిల్, గ్యాస్ రవాణాకు

వివరాలు2లో..

## దానం, కడియంకు క్లీన్‌చిట్

వారు పార్టీ మారినట్లు ఆధారాలు లేవు..

అనర్హత పిటిషన్లను కొట్టివేసిన అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

నేడు సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ



హైదరాబాద్, : ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లకు సంబంధించి శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ కీలక తీర్పును వెలువరించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. ఆ ఇద్దరూ పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని తీర్పులో పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్‌ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు.దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి

వివరాలు2లో..

## ఆ రచయితలు రాసేందుకు అనర్హులు

న్యాయవ్యవస్థపై వారికి అవగాహన లేదు

వారు విద్యావ్యవస్థలో కొనసాగరాదు

ఎన్‌సీఈఆర్‌టీ రచయితలపై సుప్రీంకోర్టు మండిపాటు



2 లో

## లోక్‌సభ స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాసం

- పార్లమెంట్ ప్రతిష్ట మంటగలపొద్దు!
- మన ప్రధాని మోదీ రాజీపడ్డారు: రాహుల్ గాంధీ
- రాహుల్ వ్యాఖ్యలపై రవిశంకర్ ప్రసాద్ అభ్యతరం
- మంటగలిపే తీర్మానాలు ఏమాత్రంసరికాదు



న్యూఢిల్లీ, మార్చి 11: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు బుధవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.మూజువాణి ఓటుతో ఈ తీర్మానాన్ని తిరస్కరించా రు. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు.దీనికి 118 మంది విపక్ష ఎంపీలు మద్దతు తెలిపారు. మూజువాణితో లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాసం వీగిపోవడంతో సభను గురువారా నికి వాయిదా వేశారు. కాగా లోక్‌సభ స్పీకర్‌పై విపక్షాలు మంగళవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా దాదాపు సుమారు 13 గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. తీవ్ర గందరగోళం, ఉద్రిక్తతలు, అధికా రపక్ష, విపక్ష సభ్యుల వాదోపవాదాల మధ్య తాత్కాలిక స్పీకర్ జగదాంబికా పాల్ నిర్వహించిన అవిశ్వాసం చర్చపై హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇస్తున్న సమయంలో ప్రతిపక్షాలు తీవ్రనినాదాలతో సభ ను అడ్డుకున్నాయి. విపక్షాల సభ్యులకు అమిత్‌షా సమాధానమిస్తూ రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విమర్శలు కురిపించారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయాల్లో రాహుల్ గాంధీ తరచూ విదేశాలకు వెళుంటారని అన్నారు. బడ్జెట్, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి కీలక చర్చల్లో పాల్గొనడానికి ఎందుకు ఇష్టపడరని అమిత్‌షా ప్రశ్నించారు. 'సమావేశాలు వచ్చినప్పుడల్లా ఆయన విదేశీ పర్యటనలు ప్లాన్ చేసుకుంటారు.మరి విదేశాల నుంచి ఇక్కడ మాట్లా డతారా?' అని ఎద్దేవా చేశారు.స్పీకర్ స్థానం

వివరాలు2లో..

# అవి అమలు చేసి తీరాల్సిందే

:కలెక్టర్లకు సిఎం దిశా నిర్దేశం

ప్రారంభమైన రెండు రోజులా సదస్సుశ్రీసంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన బ్యాలెన్స్ చేస్తున్నామని వ్యాఖ్య

13న అన్నదాత సుఖీభవ

మూడోవిడత శ్రీ మే15 నుంచే సాగుకు సిద్ధం



అమరావతి,వివిధ వర్గాల కు అందించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాల విషయమై ప్రజల్లో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించేలా చూడాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లకు ఆదేశిం చా రు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ము ఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 6వ జిల్లా కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్ల సమావేశానికి మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు హాజ రైన్నారు. తొలి రోజు కలెక్టర్ల సమావేశంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాలు, స్వ చ్ఛాంధ్ర, జీఎస్డీపీ లక్ష్యాలు, జిల్లాల్లో విజయ వంతమైన కార్యక్రమాలపై సమీక్ష నిర్వ హించారు. పీపీపీ ప్రాజెక్టులు, ఆర్టీజీఎస్, సుపరిపాలనలో సాంకేతికత, పెట్టుబడులు, వైద్యారోగ్యం, సూపర్ సిక్స్ పథకాలపై చర్చ సాగింది.ఈ సమావేశంలో ప్రభుత్వ స్కీంల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు అధికారులు-ప్రజాప్రతినిధులు కలిసి చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో యాక్షన్ ప్లాన్ ను సిఎం ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సిఎం సూచించారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంట్రప్రెన్యూర్ తయారయ్యారని తెలిపారు. వచ్చే ఏడాదికి 5 లక్షల మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 2047 నాటికి ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ ఏర్పాటు చేసుకునేలా లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవ్వాలని, ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతీ వ్యవసాయ దారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమర్ధ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని, నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు గడచిన రెండు నెలల్లో పెరిగాయని, మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నో సబ్ మెర్జెన్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని, వచ్చే ఆర్ధిక సంవత్సరంలో సాగు సీజన్ ను ముందుకు తీసుకు వచ్చేలా ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ. 14 వేల కోట్ల విద్యుత్ సబ్సీడీలు భారం తగ్గుతుందని తెలిపారు. 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామని, 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామన్నారు. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు. పిటిషన్ కల్చర్ ను తగ్గించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయని,

పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలన్నారు. కౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని, భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని సిఎం పేర్కొన్నారు.ప్రతీ మూడు నెలలకూ పాలనా

వివరాలు2లో..

## బంగాళాఖాతంలో ఆవర్తనం

విశాఖపట్నం, : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఈ నెల 11, 12 తేదీల్లో కోస్తాంధ్రలోని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ప్రధానంగా పొడి వాతావరణం నెలకొంటుంది. సముద్రం నుండి వీస్తున్న తేమ గాలుల వల్ల ఆకాశం మేఘావృతమై, అక్కడక్కడా చిరుజల్లులు పడే అవకాశంఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. రాయలసీమ, తెలంగాణల్లో పొడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## 13న పట్టాలెక్కనున్న 'అమృత్ భారత్'

అస్సాం: రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానిస్తూ సరి కొత్త 'అమృత్ భారత్' ఎక్స్ప్రెస్ రైలు మార్చి 13న పట్టాలెక్కనుంది. అస్సాంలోని కామాఖ్య నుండి హైదరాబాద్లోని చర్లపల్లి వరకు నడిచే ఈ రైలులో కేవలం స్లీపర్, జనరల్ కోచ్లు మాత్రమే ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఏపీలోని విజయవాడ, రాజమహేంద్రవరం, శ్రీకాకుళంతో పాటు తెలంగాణలోని నల్గొండ మీదుగా సాగే ఈ సర్వీసు ద్వారా సామాన్య ప్రయాణికులకు తక్కువ ఛార్జీలతో సుదూర ప్రాంతాలకు వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది.

## గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణం

హైదరాబాద్,: రాష్ట్ర గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్ శుక్లాతో బుధవారం ఉదయం 11.30 గంటలకు లోక్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేయించారు. అంతకు ముందు వందేమాతరం, జనగనమన ఆలపించా రు. గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా తెలుగులో ప్రమాణం చేయడం విశేషం. తెలంగాణ గవర్నర్‌గా నా బాధ్యతలను శ్రద్ధతో నిర్వహిస్తా ను.. రాజ్యాంగం, చట్టాన్ని పరిరక్షిస్తాను, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అంకితభావంతో పని చేస్తానని దైవ సాక్షిగా' అంటూ ప్రమాణం చేశారు. ఆ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్‌రావు, అజారుద్దీన్, దామోదర రాజనర సింహ, వాకిటి శ్రీహరి, మాజీ గవర్నర్ బండా రు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్‌రావు, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర, కేంద్ర మంత్రిగా.ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లా రుద్రాపూర్‌లో 1952 ఏప్రిల్ 1న శివప్రతాప్ శుక్లా జన్మించారు. అదే గ్రామంలో పాఠశాల విద్యను పూర్తి చేసి, గోరఖ్‌పూర్‌లో కాలేజీ విద్యను పూర్తిచేశారు. ఆ తర్వాత న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందారు. విద్యార్థిగా ఉన్నప్పుడే ఏబీవీపీ సంస్థాగత కార్యదర్శిగా పనిచేశారు. 1983లో బీజేపీలో చేరారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, యూపీ రాష్ట్ర మంత్రిగా సేవలందించారు. 1989లో మొదటిసారి గోరఖ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారుతర్వాత 1991లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 1993, 1996 లోనూ ఎన్నికైన శుక్లా.. కళ్యాణ్‌సింగ్, రామ్‌ప్రకాశ్ గుప్తా, రాజ్‌నాథ్‌ల ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేశారు. 2016 జూన్ 10న యూపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన శుక్లా.. మోదీ ప్రభుత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. ఎనిమిదేళ్లపాటు రాజ్యసభసభ్యుడిగా ఉన్నారు. 2023 ఫిబ్రవరి 18న హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ నియమితులయ్యారు. శుక్లా ప్రస్తుతం తెలంగాణ గవర్నర్‌గా వచ్చారు.

## లోక్‌సభ స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాసం

మొదటి పేజి తరువాయి

అత్యంత పవిత్రమైందని, ఆయన నిర్ణయాలను సుప్రీంకోర్టులో సైతం ప్రశ్నించలేమని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో, నేటి కాంగ్రెస్ మిత్రపక్షా లైన సమాజ్‌వాదీ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలే స్పీకర్లపై అవిశ్వాసం పెట్టాయని గుర్తుచేశారు. ఆ సమయంలో స్పీకర్లు ఛైర్‌లోనే కూర్చోగా, ఈసారి ఓం బిర్లా మాత్రం తీర్మానంపై నిర్ణయం వెలువడే వరకు ఛైర్‌లో కూర్చోకుండా కొత్త పార్లమెంటరీ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారస్పీకర్ పదవికి రాజకీయాలతో సంబంధం లేదు. సభలో ఆయన అందరివాడు, అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే స్పీకర్ ఎంపిక జరిగింది. అటువంటి వ్యక్తి నిబద్ధతను, నిష్పక్షపాత వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం లేదు అని ఆయన వ్యాఖ్యానించారు.సభా నిబంధనలను కాంగ్రెస్ పార్టీ పదే పదే ఉల్లంఘిస్తోందని అమిత్‌షా ఆరోపించారు. 'ప్రస్తు తం సభలో అమలవుతోన్న నిబంధనలు నెహ్రూ కాలంలో రూపొందబడ్డాయి, వాటి ని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సభా మర్యాదలను కాపాడటంతో ప్రతిపక్షాలు విఫలమవుతున్నాయినిబంధనలను పాటించకుండా స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు' అని అన్నారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒక స్పీకర్ పై ఇలాంటి తీర్మానం రావడం దురదృష్టకరమని, ఇది పార్లమెంటరీ సంప్రదాయాలను కించపర్చడమేనన్నారు. స్పీకర్ స్థానాన్ని రాజకీయ కోణంలో చూడటం తగదని అమిత్ షా స్పష్టం చేశారువిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ లోక్‌సభ స్పీకర్ అంటే ఇంతకు ముందు తనకు చాలా గౌరవం ఉండేదని, కానీ గత సమావేశాల్లో తొలిసారి విపక్ష నేతను మాట్లాడనివ్వలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. చాలా అంశాల్లో మోదీ రాజీ పడ్డారని ఇంతకుముందే చెప్పానని, ప్రధాని మోదీ వైఫల్యాలపై మాట్లాడడానికి స్పీకర్ అనుమతించడం లేదని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎప్పుడు మాట్లాడదామనుకున్నా, స్పీకర్ తగిన సమయం కేటాయించలేదని విమర్శించారు. దీంతో రాహుల్ ప్రసంగంపై బీజేపీ నేతలు తీవ్రఅభ్యంతరం వ్యక్తంచేశారు

# ఇక యూఎస్ ఐటీ, బ్యాంకులే టార్గెట్

టెహ్రాన్, మార్చి11: అమెరికా సంయుక్త దాడులకు ప్రతీకారం తీర్చు కుంటామని ఇరాన్ మిలటరీ కమాండ్ తా జా హెచ్చరికలు చేసింది. ఇంతవరకూ ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావ రాలపై దాడులు జరుపుతున్న తమ దళాలు పశ్చిమాసియాలోని అమెరికా, ఇజ్రాయెల్‌కు సంబంధించిన ఆర్థిక, బ్యాంకింగ్ కేంద్రాలను, టెక్ కంపెనీలను టార్గెట్ చేయనున్నట్టు హెచ్చరించింది.టెహ్రాన్‌లోని ఇరాన్ బ్యాంక్‌లపై అమెరికా-సంయుక్త దళాలు తాజా దాడి నేపథ్యంలో ఇరాన్ ఈ ప్రకటన చేసింది. 'అమెరికా, ఇజ్రాయెల్ ఆర్థిక కేంద్రాలను టార్గెట్ చేసేందుకు శత్రువే మాకు అవకాశం ఇచ్చాడు' అని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌కు చెందిన ఖతం అలన్-అల్ అన్బి యా ప్రధాన కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా దేశాల్లోని ప్రజలు బ్యాంకులకు 1,000 మీటర్ల దూరం లో ఉండాలని ఆయన హెచ్చరించారు.టెహ్రాన్‌లోని ఇరానియన్ బ్యాంకుపై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడిలో పలువురు ఉద్యోగులు చనిపోయినట్టు ఇరాన్ మీడియా పేర్కొంది. ఇందుకు ప్రతిగా పశ్చిమాసియాలోని అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఆర్థిక, బ్యాంకింగ్ కేంద్రాల పై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించినట్టు ఐఆర్ఎన్ఏ వార్త సంస్థ వెల్లడించింది. ఇరాన్ తాజా హెచ్చరికలతో ముఖ్యంగా దుబాయ్, యూఏఈలోని పెద్ద సంఖ్యలో ఉన్న అంతర్జాతీయ బ్యాంకులు,



ఆర్థిక సంస్థలకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.సౌదీ అరేబియా, బహ్రెయిన్‌లలోనూ ప్రధానమైన ప్రాంతీయ ఆర్థిక కేంద్రాలు ఉన్నాయి. మరోవైపు, పర్షియన్ గల్ఫ్ వెంబడి ఇరాన్ మిలటరీ దాడులు చేస్తోంది. ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే అంతర్జాతీయ ట్రావె ల్ హబ్‌లోలో ఒకటైన దుబాయ్ ఇంటర్నేషనల్ విమానాశ్రయం సమీపంలో ఇరాన్ డ్రోన్లతో దాడి చేసింది. ఈ దాడుల్లో నలుగురు గాయపడ్డారని అధికారులు తెలిపారు.వీరిలో ఒక భారతీయుడు స్వల్పంగా గాయపడ్డాడు. ఇరాన్ కాల్పులను అడ్డుకున్నట్లు యూఏఈ వైమానిక సైన్యాలు తెలిపాయి. అయితే విమాన సర్వీసులు కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. ఎనిమిది ఇరాన్ డ్రోన్లలను కూల్చేసినట్టు కువైట్ ప్రకటించగా, తమ ఆయిల్ ఫీల్ దిశగా వెళ్తున్న డ్రోన్లను కూల్చేసినట్టు సౌదీ అరేబియా తెలిపింది. దాడుల కారణంగా హోర్ముజ్ జల సంధి వెంబడి వాణిజ్య నౌకలు నిలిచిపోయి వరుసగా ఐదోరోజు కూడా ఆయిల్ సరఫరాలకు తీవ్ర అంతరాయం కలిగింది.క్షేమంగా ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబఇరాన్ కొత్త సుప్రీం నేత మొజ్తా బా ఖమేనీ మధ్యప్రాచ్యంలో జరుగుతున్న ఘర్షణల్లో గాయపడినట్టు వచ్చిన వార్తలను ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజిష్కియాన్ కుమారుడు యూసఫ్ పెజిష్కియాన్ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. మొజ్తా బా ఆరోగ్యంతో, సురక్షితంగా ఉన్నారని తెలిపారు. ఇరాన్ కొత్త సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ మధ్య ఆసి యా దేశాల్లో జరుగుతున్న ఘర్షణల్లో గాయపడినట్టు వచ్చిన వార్తల ను ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజిష్కియాన్ కుమారుడు యూసఫ్ పెజిష్కి యాన్ ఖండించారుఖమేనీ ఆరో గ్యం, ఆచూకీ విషయంపై ఊహాగానాల నేపథ్యంలో యూసఫ్ తాజా ప్రకటన చేశారు. మొజ్తాబా గాయపడినట్టు వస్తున్న వార్తలు తన దృష్టికి వచ్చాయని, ఆయనతో టచ్లో ఉన్న స్నేహితులతో ఈ విషయమై ఆరా తీసానని యూసఫ్ తెలిపారు. ఆయ న సురక్షితంగా, ఆరోగ్యంగా ఉన్నట్టు వారు తెలిపారని చెప్పారు.

## ఆ రచయితలు రాసేందుకు అనర్హులు

న్యూఢిల్లీ, మార్చి11:న్యాయవ్యవస్థపై ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సాంఘిక శాస్త్ర అధ్యాయం రచయితలపై సుప్రీంకోర్టు బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రచయి తలకు న్యాయవ్యవస్థపై సరైన అవగాహన లేదని, తదుపరి తరానికి పాఠ్యపుస్తకాలను రూపొందించడా నికి వారు అర్హు లు కాదని కోర్టు పేర్కొంది. ఇందులో పాల్గొన్న ముగ్గు రు రచయితలను భవిష్యత్తు పాఠశాల పా ఠ్యాంశాలు లేదా పాఠ్యపుస్తకాల తయారీతో సంబంధం కలిగి ఉండకూడదని ఆదేశించింది.8వ తరగతి ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపు స్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'పై వివాదాస్పద అధ్యాయాన్ని రూపొందించడంలో పాల్గొన్న ముగ్గురు రచయితలపై సుప్రీంకోర్టు కఠినమైన ఉత్తర్వులు జారీ చేసింది, భవిష్యత్ తరాలకు పాఠ్యాంశాలు లేదా పాఠ్యపుస్తకాల తయారీలో వారు సంబంధం కలిగి ఉండటానికి అనర్హులు అని పేర్కొంది.-- ప్రొఫెసర్ మిచెల్ డానినో, సుపర్ణ దివాకర్‌అలోక్ ప్రసన్న కుమార్‌లు ఈ అధ్యాయాన్ని తయారు చేయడంలో ఉన్న కంటెంట్, అనుసరించిన ప్రక్రియను తీవ్రంగా పరిగణించిన కోర్టు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు, ప్రజా నిధులను పొం దుతున్న అన్ని సంస్థలను ముగ్గురు రచయితల నుంచి విడిపోవాలని, ప్రభుత్వ నిధు లతో కూడిన విద్యా పనులలో వారిని పాల్గొనకుండా ఉండాలని ఆదేశించిందిభావి భారత పౌరులైన విద్యార్థులకు తప్పుడు సమాచారాన్ని అందించేవారు విద్యా వ్యవస్థలో కొనసాగ రాదని పేర్కొంది.8వ తరగతి ఎన్‌సీఈఆర్‌టీ రాజకీయ శాస్త్ర పాఠ్యపుస్త కంలో న్యాయవ్యవస్థలో అవినీతిపై ఉన్న ఒక విభాగానికి సంబంధించి సుప్రీంకోర్టు ప్రారంభించిన సుమో టో కేసు నుంచి ఈ విషయం తలెత్తింది. ఈ కంటెంట్ భారత న్యా యవ్యవస్థ పనితీరును తప్పు గా సూచిస్తుందా, దాని ముసాయిదా, ఆమోదం సమయంలో సరైన విధానాలను అనుసరించారా అని కోర్టు పరిశీలించింది. విచారణ సం దర్భం గా, అధ్యాయాన్ని సవరించడానికి ఎన్‌సీఈ ఆర్‌టీ తీసుకున్న చర్యలను కూడా కోర్టు సమీక్షించింది.

## థాయ్‌లాండ్ కార్గోషిప్‌పై క్షిపణిదాడి!

మొదటి పేజి తరువాయి

తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ప్రపంచ దేశాలపై ఇప్పటికే ఈ ప్రభావం కనిపిస్తున్నట్టు ఆందోళనలు వ్యక్తమవుతుండగా, తాజాగా థాయ్‌లాండ్ కార్గోషిప్‌పై దాడి మరింత ఆందోళనకు తావిస్తోంది. ఈ నౌకను రెండు క్షిపణులు దాడి చేసినట్లు సమాచారం.

## గూగుల్ ఏఐ హబ్ మీద కోర్టుకెళ్లడం రాష్ట్రాభివృద్ధికి వ్యతిరేకం

అమరావతి: విశాఖలో గూగుల్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఏఐ హబ్‌కు వ్యతిరేకంగా కోర్టుకెళ్లడం ద్వారా జగన్ మరోసారి తన అభివృద్ధి వ్యతిరేక రాజకీయాలకు తెరలేపారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. విశాఖలో గూగుల్ సంస్థ పెట్టుబడులు దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ అని పేర్కొన్నారు. యువత, రాష్ట్ర భవిష్యత్తు మీద మీకెందుకు విద్వేషం? అంటూ జగన్‌ను నిలదీశారు. వైకాపా వాళ్లు ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్రాభివృద్ధి ఆగదని బుధవారం ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. "మొదట అమరావతిని వ్యతిరేకించారు. ఆ తర్వాత 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం చేసుకొన్న విద్యుత్ ఒప్పందాల్ని రద్దు చేశారు. ఉద్యోగాలు సృష్టించే ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్లకు వ్యతిరేకంగా కోర్టుల్లో వ్యాజ్యాలు వేశారు" అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

# అవి అమలు చేసి తీరాల్సిందే

మొదటి పేజి తరువాయి

అంశాలపై సమీక్ష చేసుకుని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఉన్న పరిమిత వనరులతోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్సు చేస్తున్నామని తెలిపారు. గతంలో కార్యాలయాల్లో కూర్చుని ఫైల్స్ రాసే పరిస్థితి నుంచి వర్చువల్ పనివిధానాన్ని తీసుకువచ్చామని అన్నారు. గడచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకువచ్చాంమని, ప్రభుత్వం తీసుకువచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయని, వీటి అమలులో ఉదాసీనత వద్దన్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా తీసుకువచ్చిన 10 సూత్రాలు అమలు చేస్తే సుపరిపాలన అందించేందుకు వీలవుతుందన్నారు. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలని, సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ఎక్కడా చిన్న పొరపాటు కూడా దొర్లకుండా పారద ర్శకంగా అమలు చేయాలని ఆదేశించారు. 13 తేదీన అన్నదాత సుఖీభవ పథకాన్ని మూడో విడత అమలు చేస్తున్నామన్నారకేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్ము వేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్దామని తెలిపారు. ఖరీఫ్ సాగు కోసం మే 15 తేదీన నీటిని విడుదల చేస్తున్నామని, సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామన్నారు. ఇంద్ర ధనస్సు పేరిట దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ చార్జీల భారం వేశారని, తొలిసారి ట్రూ డౌన్ చేశామన్నారు. 4600 కోట్ల రూపాయల భారాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. ఈ ఏడాది 39 పైసల మేర విద్యుత్ కొనుగోలు ధర తగ్గిస్తామని పేర్కొన్నారు. కుసుమ్ కింద 3 లక్షల పంప్ సెట్లు ఇస్తున్నామని, సబ్ స్టేషన్ యూనిట్ గా మైక్రో గ్రిడ్ ఏర్పాటుతో పాటు ప్రోజ్యూమర్ కాన్సెప్టును సమర్థంగా అమలు చేయాలని తెలిపారు. వ్యవసాయానికి ప్రోత్సహిమిద్దాం... ఐటీ, ఏఐ, క్వాంటం ల్యాబ్స్ తరహాలో వ్యవసాయం కోసం ఓ బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయానికి ప్రోత్సహమిచ్చేలా ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అనే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

## దానం, కడియంకు క్లీన్‌చిట్

మొదటి పేజి తరువాయి

ఊరట లభించినట్లయ్యింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పనిచేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ బుధవారం విచారణ చేపట్టారుఈ విచారణలో తాము ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేయడంతో.. అనర్హత పిటిషన్ కొట్టివేశారు. ఇదే అంశంపై గురువారం దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో విచారణ ఉండటంతో ఒక రోజు ముందే తీర్పును వెల్లడించారు. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సూచించింఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తీర్పు వెలువరించారు. దీంతో ఇప్పటివరకు పార్టీ ఫిరాయిపులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మె ల్యేలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడలేదని స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఎం సంజయ్‌కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డి, టీ ప్రకాష్‌గౌడ్, కాలే యాదయ్య, అరికెపూడి గాంధీలు ఉన్నారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందే బీఆర్ఎస్ అని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫిరాయింపుల గురించి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. స్పీకర్ తన అధికార పరిధిలోనే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కేటీఆర్, హరీష్ రావు ఏం మాట్లాడినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసిందే బీజేపీ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందనే ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ఆయన పేర్కొన్నారుకేసీఆర్ క్షమాపణ చెబితే.. నేను రాజీనామాకు సిద్ధం: కడియబీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన అనర్హత పిటిషన్ చట్టబద్దం కాదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పార్టీ ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై కేసీఆర్ ఎందుకు పిటిషన్ వేయలేదని ఆయన ప్రశ్నించారు. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల నేతలు ఎంత మందిని చేర్చుకున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో చేసింది తప్పని భావించి, తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణలు చెబితే.. ఎమ్మెల్యే పదవికీ రాజీనామ చేసి ఉపఎన్నికకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

# అప్పులే ఆధారం

మొదటి పేజి తరువాయి

తీసుకువచ్చారని... ఇక 2025-26 ఏడాదిలో పరిస్థితి ఇంతకన్నా కూడా ఘోరంగా ఉంది అని చెప్పారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు తెచ్చిన మొత్తం అప్పులు రూ.3.2 లక్షల కోట్లు అని అన్నారు. తమ హయాంలో చేసిన అప్పుల్లో 96 శాతం అప్పులు ఈ రెండేళ్లలోనే చేశారు అని తెలిపారు. తమ ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు కేవలం రూ.3.31 లక్షల కోట్లు మాత్రమేనన్నారు. ఎవరు జాగ్రత్తగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించారు, ఎవరు ఆర్థిక వ్యవస్థను డ్యామేజ్ చేశారన్నది కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడంలేదు అని చెప్పారు. విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతి, దోపిడీ కారణంగా రాష్ట్రానికి ఆదాయాలు రావడం లేదు అని అన్నారు. వనరులన్నింటినీ కూడా దోచేసి సొంత జేబులు నింపుకుంటున్నారు అని దుమ్మెత్తిపోశారు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, లెటరైట్, గ్రానైట్, లిక్కర్, భూములు, అధిక రేట్లకు పీపీఏలు దేన్నీ వదిలిపెట్టడంలేదు అని చెప్పారు. దోపిడీ జరిగితే, ప్రభుత్వానికి ఆదాయాలు ఎలా వస్తాయి ? సంక్షేమం, అభివఅద్ధి ఎలా నడుస్తుంది ? అని ప్రశ్నించారు. విశాఖపట్నంలో అత్యంత విలువైన భూములను కారుచవకగా కట్టబెడుతూ దోపిడీకి పాల్పడుతున్నారు అని ఆరోపించారు. రూ.5 వేల కోట్ల విలువ చేసే 54 ఎకరాల ప్రభుత్వ భూములను చంద్రబాబు బంధువు కబ్జాచేస్తున్నారు అని జగన్ ఆరోపించారు. ప్రొక్లెయిన్‌లతో లెవల్ చేసి, ప్రభుత్వం పెట్టిన బోర్డులను పీకేసి ఆక్రమించుకుంటున్నారు అని అన్నారు. ఇంత బహిరంగంగా ఒక ముఖ్యమంత్రి, ఆయన బంధువు, లోక్‌సభ ఎంపీ కలిసి ప్రజల ఆస్తులను దోచేస్తున్నారు అని చెప్పారు. ప్రభుత్వంతోపాటు వ్యవస్థలన్నీ చోద్యం చూస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల ఆస్తులను రాబందుల్లా కొల్లగొడుతున్నారు అని ధ్వజమెత్తారు. ఆర్‌బీఐ అడ్వాన్స్‌లమీద ఆధారపడకుండా, రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో,మినిమం బ్యాలెన్స్ నగదు నిల్వ ఉండే రోజులు పడిపోయాయన్నారు. ఏ కష్టాలు లేనప్పటికీ 2024-25లో నగదు నిల్వలున్న సమయం కేవలం 8 రోజులకు పడిపోయిందన్నారు. 365 రోజుల్లో 357 రోజులు మినిమం బ్యాలెన్స్ కూడా ట్రెజరీల్లో లేవు అని చెప్పారు. వైసిపి మీద తప్పుడు ప్రచారాలు చేస్తూ మరోవైపు ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్నారని, చేస్తున్న అప్పుల్ని బయటకు రానీయకుండా దాచేసే ప్రయత్నం చేస్తున్నారు అని చెప్పారు. 2024-25లో చేసిన బడ్జెట్ అప్పులు రూ.60,485 కోట్లని వీళ్ల ప్రభుత్వం చెబుతోందని, కాని కాగ్ మాత్రం ఆ ఏడాదిలో చేసిన అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పింది అని వైఎస్.జగన్ అన్నారు.వచ్చిన తర్వాత అప్పులు అమాంతం పెంచారని ధ్వజమెత్తారు. నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత వరకు అప్పు తీసుకోవచ్చో కేంద్ర ప్రభుత్వం విధించే ఆ పరిమితి నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందని చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోచిపెట్టడమే సరిపో తుందని ఎద్దేవా చేశారు. మట్టిని, ఇసుక, భూములు, లిక్కర్ దేన్ని వదలడం లేదు అని ప్రజలకు సంక్షేమం ఎలా అందుతుంది, వీళ్ల దోపిడికి వైజాగ్‌లో జరిగిన భూదోపిడీయే నిదర్శనం అని అన్నారు. ఓవైపు తమపై తప్పుడు ప్రచారాలు చేస్తారని మండిపడ్డారు. అప్పులు చేస్తారు ... ఆ అప్పులు బయట పడకుండా దాచేసే ప్రయత్నం చేస్తారు అని నిప్పులుచెరిగారు. కాగ్ రిపోర్టులో అప్పులు రూ.81,082.51 కోట్లు, కానీ అసెంబ్లీలో రూ.60,485.40 కోట్లు ఉందన్నారు. సుమారు రూ.20 వేల కోట్లు వ్యత్యాసం ఉంది

# మిషన్ హార్టి విజన్ ను మోడల్‌గా తీసుకోవాలి



---జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి ప్రశంసలు
----మిషన్ గురించి కల్లెక్టర్ల సమావేశంలో
వివరించిన రాంసుందర్ రెడ్డి

ప్రజాస్వామ్యం / విజయనగరం:

జిల్లాలో ఉద్యాన సాగును విస్తరించేందుకు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ప్రత్యేకంగా రూపొందించి, ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ హార్టి విజన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ మిషన్‌ను మిగిలిన కలెక్టర్లు కూడా ఆదర్శంగా తీసుకొని అన్నిజిల్లాల్లో అమలు చేయాలని సిఎం కోరారు.అమరావతిలో బుధవారం నుంచి ప్రారంభమైన కల్లెక్టర్ల సదస్సులో తొలి రోజున 7 జిల్లాల కల్లెక్టర్లకు జిల్లాల అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలను వివరించేందుకు అవకాశం ఇవ్వగా, జిల్లా కలెక్టర్ అందులో ఒకరు కావడం విశేషం . కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నుండి ఉద్యాన సాగు కు జిల్లాలో అవకాశం ఎక్కువగా ఉందని, దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని భావించిన కలెక్టర్ ఆ దిశగా ప్రణాళికలు రచించారు. అందులో భాగంగానే కల్లెక్టర్ల సదస్సులో మిషన్ హార్టి విజన్ గురించి పిపిటి ద్వారా కలెక్టర్ వివరించి సిఎం నుంచి ప్రశంసలు పొందారు.

### మిషన్ గురించి వివరించిన కలెక్టర్

ఈ ప్రత్యేక ప్రణాళిక ద్వారా జిల్లాలో ఉద్యాన సాగును పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. హోప్ (హార్టికల్చర్ ట్రాన్స్ఫర్మేషన్ ఫర్ (ప్రోస్పరిటి అండ్ ఎంపవర్మెంట్) పేరిట రూపొందించిన ఈ ప్రణాళిక క్రింద జిల్లాలో 10 వేల ఎకరాల్లో కూరగాయలు, ఆకుకూరలు, కొబ్బరి, ఆయిల్ పామ్, డ్రాగన్ ఫ్రూట్ తదితర ఉద్యాన పంటలను, అంతర్ పంటలను సాగు చేయడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. రబీ (2025 -26 ) లో 4 వేల ఎకరాలు లక్ష్యం కాగా 4,822 ఎకరాలలో పంట వేయడం జరిగిందని, ఖరీఫ్ (2026-27) లో 6 వేల ఎకరాలలో లక్ష్యంగా చేసుకొని , రెండు దశలలో మొత్తం 10 వేల ఎకరాలలో సాధించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి లో రైతుకు సహకారం అందించడం వలన రబీ లో 1,547 ఎకరాల్లో ఉన్న ఉద్యాన సాగు 4,822 ఎకరాలకు 120.55 శాతం పెరిగిందని వివరించారు.

### అమలు ఇలా :

ప్రతి గ్రామం నుండి చురుకుగా ఉండే ఒక ఛాంపియన్ ఫార్మర్ ను గుర్తించి ఇతర ఉత్సాహవంతులైన రైతులకు అవగాహన కలిగించడానికి జిల్లాలో 950 మంది ఛాంపియన్ ఫార్మర్స్ ను గుర్తించడం జరిగిందని తెలిపారు. 2026-27 ఖరీఫ్ కు 6 వేల ఎకరాలలో ఉద్యాన సాగు పెంచడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులను గుర్తించడం, డి.ఆర్.డి.ఏ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం , మైక్రో ఇరిగేషన్ ద్వారా మౌలిక నీటి వనరులను సమకూర్చడం, ప్రకృతి వ్యవసాయం కోసం సి.ఎన్.ఎఫ్. శాఖను సమన్వయం చేయగా ఉద్యాన శాఖ ద్వారా సాంకేతికపరమైన అంశాలను అందించడానికి ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. అలాగే డి.ఆర్.డి.ఏ. ద్వారా 24 వాయిదాల్లో తిరిగి చెల్లించే విధంగా రుణాలు మంజూరు చేసి బోరు బావులను తవ్వడం, ఇందుకోసం భూగర్భ జలాల శాఖ బోర్ వెల్ పాయింట్స్ ను గుర్తించడం, విద్యుత్ శాఖ ద్వారా విద్యుత్ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. కేవలం ఒకే పంటకు పరిమితం కాకుండా, ఐదెకరాలను క్లష్టర్‌గా ఏర్పాటు చేసి, వివిధ రకాల పంటలను పండించడం జరుగుతుందన్నారు. అలాగే ఐదెకరాలు పైబడిన రైతులను గుర్తించి ఆయిల్ పాం లాంటి వాణిజ్య పంటలతోపాటు, అంతర్ పంటలుగా కూరగాయలు, పళ్లను సాగు చేయడానికి ప్రణాళికను రూపొందించామని తెలిపారు.

### మార్కెట్ సౌకర్యాలు :

ఏడాది పొడుగునా పండే పంటలను విక్రయించడానికి వీలుగా విజయనగరంలోని రైతుబజార్లతో బాటు విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, అలాగే విశాఖపట్నం జిల్లాల్లో నున్న రైతు బజార్లకు లింక్ చేయడం జరుగుతుందని తెలిపారు. మధ్యవర్తులను , దళారులను నియంత్రిచడానికి రిలయన్స్ ఫ్రెష్, బిగ్ బాస్కెట్, బ్లింకిట్ వంటి సంస్థలతో నేరుగా టై అప్ పెట్టుకోవడం జరుగుతుందని వివరించారు.రబీ లో విజయవంతం అయినందున మిగిలిన 6 వేల ఎకరాలలో ఖరీఫ్ లో సాధించగలమనే నమ్మకంతో జిల్లా యంత్రాంగం పని చేస్తోందని వివరించారు. రైతుల సహకారంతో, శాఖల సమన్వయంతో, మార్కెట్ లింకింగ్ వలన సుస్థిర సాగు చేసి, ఉత్తరాంధ్రలోనే హార్టికల్చర్ హబ్ గా విజయనగరాన్ని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. జిల్లాలో 90 శాతం మంది చిన్న సన్నకార రైతులే ఉన్నారని, వారిని ఉద్యాన పంటలవైపు మళ్లించేలా చేయడం ద్వారా నిరంతరం అధిక ఆదాయాన్ని అందించడమే ఈ మిషన్ లక్ష్యమని కలెక్టర్ వివరించారు.మిషన్‌ను మోడల్‌గా తీసుకోవాముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మిషన్ హార్టీ విజన్ మంచి ప్రయోగమని ముఖ్యమంత్రి అభినందించారు. జిల్లాలో భౌగోలిక సమస్యలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు మంచి కసరత్తు చేశారని ప్రశంసించారు. జిల్లాలో వర్షపాతం ఎక్కువగా ఉంటుందని, భూగర్భ జలాలు కూడా సంవృద్ధిగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. అయితే రైతులు పంటల మార్పిడికి వెనుకాడుతున్నారని, ఈ మిషన్ వల్ల రైతుల్లో అవగాహన కల్గించి, ఉద్యాన పంటలను సాగు చేసేందుకు ముందుకు రప్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అభివృద్ధిని వ్యవసాయానికే పరిమితం కాకుండా, పారిశ్రామిక, పర్యాటక, రియల్ ఎస్టేట్ అభివృద్ధికి కూడా కృషి చేయాలని సూచించారు. ఎన్‌టిఆర్ జలసిరి పథకాన్ని పునఃప్రారంభించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా సిఎం హామీ ఇచ్చారు.

# విజ్ఞాన యాత్రలో పాల్గొన్న మరుపల్లి విద్యార్థులు

## సందర్శనల ద్వారా విద్యార్థులకు అనేక- అంశాలపై అవగాహన - ప్రధానోపాధ్యాయురాలునాగమణి




ప్రజాస్వామ్యం / గజపతినగరం:

గజపతినగరం మండలంలోని మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7, 8 వ తరగతులు చదువుతున్న 30 మంది విద్యార్థులను వివిధ ప్రాంతాలకు విజ్ఞాన యాత్ర నిమిత్తం తీసుకువెళ్లినట్లు ప్రధానోపాధ్యాయురాలు నాగమణి బుధవారం తెలిపారు. పీ.ఎం శ్రీ నిధులతో విద్యార్థిని, విద్యార్థులను జిల్లాలోని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రానికి , సెంచరియన్ యూనివర్సిటీ కి తీసుకువెళ్లి యూనివర్సిటీ ప్రొఫెసర్లను కలిసి అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని నాగమణి




విలేకరులకు తెలియజేశారు. ఉచిత ఒకేషనల్ సందర్శన కార్యక్రమంలో భాగంగా బొండపల్లి వనమిత్ర లోని గల నర్సరీని , గజపతినగరం ఏరియా ఆసుపత్రిని సందర్శించడం జరిగిందన్నారు. ఇటువంటి సందర్శనల ద్వారా విద్యార్థులకు అనేక అంశాలపై అవగాహన ఏర్పర్చడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె అన్నారు. విద్యార్థులకు తెలియని చాలా విషయాలను ఈ యాత్రల ద్వారా తెలుసుకోవడం విద్యార్థులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని ఆమె అన్నారు.



## ఉపాధి హామీ చట్టం తూట్లు
# పొడుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

సిపిఎం ఆధ్వర్యంలో వాడవాడల ప్రచారం.



ప్రజాస్వామ్యం/ పాచిపెంట/ మన్యం జిల్లా.. మార్చి11:దేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, పాత పద్ధతిలో కొనసాగించాలని,కేంద్రం చేసిన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. పథకంలో చేసిన మార్పులను, కూలీలకు, రైతులు కు కలిగిన నష్టాన్ని వివరిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని సిపిఎం నిర్వహిస్తుంది. అందులో భాగంగా మన్యం జిల్లా పాచిపెంట మండలం, పాంచాలి లో ప్రచార కార్యక్రమాన్ని సిపిఎం ప్రతినిధి బృందం ప్రారంభించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వై నాయుడు ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు వెనుకబడి ఉన్న జిల్లాలలో మన్యం జిల్లా కూడా ఉంది, వలసలు ఎక్కువగా ఉన్న, కంపెనీలు తక్కువగా ఉన్న ప్రాంతం, ఉన్న కంపెనీలు మూతబడి ఉన్న ప్రాంతంగా మన్యం జిల్లా ఉంది.ఈ జిల్లాలో ఉన్న కొద్దిపాటి వ్యవసాయం మినహా మరో ఉపాధి అవకాశాలు లేవు.ఉపాధి హామీ పథకమే ప్రధాన ఉపాధి అవకాశాలుగా ఉంది.కేంద్రం చేసిన కొత్త చట్టం, నిధులు కుదిశీచడం, పని దినాలు కుదించడం, తద్వారా ఉపాధి కూలీలకు కనీస కూలి గిట్టుబాటు కాని పరిస్థితి ఏర్పడుతుంది.అందుకోసం కూలీల్లో ప్రచారం సిపిఎం నిర్వహిస్తూ ఈనెల 13వ తేదీన కలెక్టరేట్ వద్ద కూలీలందరినీ కదిలించే ధర్నా నిర్వహిస్తుంది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.శ్రీను, కె. ఈశ్వరరావు మాట్లాడారు.ఇప్పటికే కూలీలకు అవసరం అయ్యే బడ్జెట్ కేటాయించకపోవడం వలన కూలీలకు కనేసుకుని గిట్టుబాటు కానీ పరిస్థితి ఉంది కూలీలకు మౌలిక సదుపాయాలైన మజ్జిగ, టెంట్లు, నీరు, పనిముట్లు, ఈ కాలంలో అందడం లేదని,ఇలాంటి తరుణంలో బడ్జెట్ పెంచి, పథకానికి మరిన్ని హక్కులు ఇవ్వాల్సిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు, రెండు ఉన్న హక్కులు కోల్పోయేలా నిర్ణయాలు చేస్తున్నారనిచివరకు మహాత్మా గాంధీ పేరుని కూడా వివాదం చేసి పేరు మార్చారని, ఉపాధి కూలీలు అందరూఐక్య మై పోరాటం చేసి మాత్రమే ఈ నిర్ణయాలు ఆపగలరని ,ఈనెల 13వ తేదీన జరిగే ఉపాధి కూలీల కలెక్టరేట్ ధర్నాలో కూలీలంతా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. పాచి పెంట మండలం పాంచాలి వద్ద ప్రారంభమైన ప్రచార కార్యక్రమం గురునాయుడుపేట, మోసూరు, గరెల్ల వలస పాచిపెంట,కొత్తవలస, గడి వలస , తోటవలస విశ్వనాధపురం, ప ణుకు వలస లలో జరిగిందిసిపిఎం మండల నాయకులు సుర్రు రామారావు, జర్నీ రామయ్య, మంచాల శీను, ఆటో యూనియన్ నాయకులు పోలరాజు, రమేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ప్రాజెక్టులకు
# రెరా రిజిస్ట్రేషన్ తప్పనిసరి



విజయనగరంకోట ప్రజాస్వామ్యం / గజపతినగరం:

రాష్ట్రంలో 500 చదరపు మీటర్లు లేదా 8 అపార్ట్మెంట్ల కంటే ఎక్కువగా కలిగిన ప్రతి హౌసింగ్ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) వద్ద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎపి రెరా చైర్మన్ ఆర్.ఎస్.శివారెడ్డి తెలిపారు. రెరా ఆధ్వర్యంలో రెరా చట్టం, 2016 నిబంధనలు, వాటి అమలు విధానంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నగరంలోని ప్రయివేటు హోటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ రెరా వద్ద రిజిస్ట్రేషన్ పొందని ప్రాజెక్టులపై ప్రాజెక్టు వ్యయంలో పది శాతం అపరాధ రుసుం విధించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోని ప్రాజెక్టులకు మార్చి 31 వరకు 50 శాతం అపరాధ రుసుం సబ్సిడీతో రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించినట్లు చెప్పారు. నిర్మాణ రంగంలో వచ్చే సమస్యలు, ఫిర్యాదులను రెరా ద్వారా మాత్రమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో వాస్తవంగా కల్పిస్తున్న సౌకర్యాలను మాత్రమే వినియోగదారులకు తెలియజేయాలని, అగ్రిమెంట్లో పొందుపరచుకోవాలని తెలిపారు. అగ్రిమెంట్లో పొందుపరిచిన విధంగా ప్రాజెక్టు పూర్తి చేయకున్నా, వసతులు కల్పించకున్నా ఫిర్యాదుల మేరకు రెరా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెరా అసిస్టెంట్ డైరెక్టర్ జివిజిఎస్ వరప్రసాద్, సభ్యులు రాజశేఖర్ రెడ్డి, కామేశ్వరరావు, శివారెడ్డి, వెంకటరత్నం, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, జె.కులదీప్ పాల్గొన్నారు.


# వ్యవసాయ సాంకేతికతలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
డ్రోన్ల వినియోగంపై ముఖ్యమంత్రికి
వినూత్న ప్రతిపాదన చేసిన మన్యం జిల్లా కలెక్టర్



న్యూస్ టైమ్స్/అమరావతి, మార్చి 11 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వ్యవసాయ సాంకేతికతలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక కార్యాచరణను ప్రకటించారు. బుధవారం అమరావతిలో జరిగిన 6వ జిల్లా కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ ఆధునీకరణ, డ్రోన్ల వినియోగం మరియు నానో యూరియా ప్రోత్సాహంపై కలెక్టర్లతో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సదస్సులో మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి డ్రోన్ల వినియోగంపై ఒక వినూత్న ప్రతిపాదనను ముఖ్యమంత్రికి వివరించారు. టెలికాం రంగంలో 'జియో' ఏ విధంగానైతే తక్కువ ధరకు సేవలను అందించి ప్రజలను సాంకేతికత వైపు మళ్లించిందో, అదే తరహాలో డ్రోన్ సేవలను కూడా రైతులకు చేరువ చేయాలని కోరారు. చిన్న కమతాల రైతులకు (సగటున 1.2 ఎకరాలు) అవగాహన కల్పించేందుకు, ప్రారంభంలో కేవలం రూ. 50 వంటి అత్యల్ప ధరకే డ్రోన్ ద్వారా మందుల పిచికారీ సేవలు అందించాలని ప్రతిపాదించారు. దీనివల్ల కూలీల కొరత తీరడమే కాకుండా, పురుగుమందుల వృధా తగ్గి నేరుగా మొక్కలకే అందుతాయని, తద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు కీలక ఆదేశాలు, మార్గదర్శకాలు జారీచేశారు. గిరిజన ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలు డ్రోన్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా టెండర్లు పిలవాలని సూచించారు. సాధారణ యూరియా సబ్సిడీ భారాన్ని తగ్గించి, పర్యావరణ హితమైన, సమర్థవంతమైన నానో యూరియాను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి దీని సరఫరా కోసం ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే సాంకేతికత ఒక్కటే మార్గమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రోన్ల వినియోగం ద్వారా రైతులకు శ్రమ తగ్గి ఆదాయం పెరుగుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఈ డ్రోన్ పైలట్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ చేసిన ఇజ్జురోతు రామునాయుడు



ప్రజాస్వామ్యం / గజపతినగరం:

మండలంలోని జిన్నాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 103 మంది విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు, ఆపస్ రాష్ట్ర కార్యదర్శి ఇజ్జురోతు రామునాయుడు అతని తల్లి చిన్నమ్మలు జ్ఞాపకార్థం అట్టలు,పెన్నులు పెన్సిల్స్ ,ఎరేజర్స్,స్కేల్స్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రామనాయుడు మాట్లాడుతూ, విద్యార్థులందరూ చక్కగా 10వ తరగతి పరీక్షలు రాసి, ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, మంచి మార్కులు తెచ్చుకోవడం ద్వారా స్కూలుకి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంచాడ సన్యాసినాయుడు, రిటైర్డ్ ఎంఈఓ ఇజ్జిరోతు రామునాయుడు, కొత్త శ్రీరంగరాజపురం సర్పంచ్ పైడపునాయుడు, గ్రామ పెద్దలు అప్పలనాయుడు,సూరి నాయుడు, సత్యారావు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెండో రోజూ ఎసిబి తనిఖీలు

విజయనగరం టౌన్ : విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో రెండో రోజు బుధ వారం కూడా ఎసిబి తనిఖీలు కొనసాగాయి. ఉదయం 10.30 గంటలకు కార్యాలయానికి చేరుకున్న ఎసిబి అధికారులు రికార్డులను పరిశీలించారు. ఆ రికార్డుల ఆధారంగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని వెంటపెట్టుకుని పలు నిర్మాణాలను పరిశీలించారు. పలు డివిజన్ల ప్లానింగ్ కార్యదర్శులను కూడా రప్పించుకొని వివరాలను ఆరాతీశారు. లైసెన్స్ సర్వేయర్లను కూడా కార్యాలయానికి పిలిపించి, భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండో రోజు కూడా ఎసిబి తనిఖీలు నిర్వహిష్టించడంతో కార్యాలయం మూగబోయింది. రికార్డులు పరిశీలించిన ఎసిబి అధికారులు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది నుంచి రాతపూర్వకంగా లేఖలు తీసుకున్నట్టు సమాచారం.

# వేసవి వడగాల్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా అధికారులకు జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి దిశానిర్దేశం

**ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 11** :రానున్న వేసవి కాలంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా అధికారులు ముందస్తు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వడగాల్పుల నివారణ కార్యాచరణ ప్రణాళిక – 2026' అమలుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. వాటికి అనుగుణంగా ప్రతి అధికారి నిర్లక్ష్యం వహించకుండా పటిష్ట చర్యలు చేపట్టి,ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని హితవు పలికారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వడగాల్పుల నివారణ ముందస్తు చర్యలపై జిల్లా అధికారులతో ఆయన సమావేశం







నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వడగాల్పుల నివారణ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలను గుర్తుచేస్తూ, వాటిని తూ.చ పాటించాలని ఆదేశించారు. జిల్లాలో వడదెబ్బ వలన ఒక్క ప్రాణ నష్టం జరగరాదని, అందుకు తగిన విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, కొన్ని చోట్ల మజ్జిగ పంపిణీ కూడా చేసేలా ఆలోచనలు చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని, వడదెబ్బకు గురైన వారికి తక్షణమే అందించాల్సిన ప్రథమ చికిత్సపై గ్రామ స్థాయిలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. ప్రయాణాల్లో ఉన్న వారికి సైతం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసేలా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వడగాల్పులు మరియు పిడుగుల బారి నుండి రక్షణ పొందేలా కరపత్రాలు, ఐ.ఇ.సి మెటీరియల్ ద్వారా ప్రజలను చైతన్య పరచాలని, మండలాల వారీగా ఉష్ణోగ్రతల సమాచారాన్ని ఎప్పటికప్పుడు వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులకు చేరవేయాలని అన్నారు.


అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు

మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదని, తగినంత నీరు మరియు ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్యం మరియు పశు గ్రాసం విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సాంకేతికతలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు-డ్రోన్ల వినియోగంపై ముఖ్యమంత్రికి వినూత్న ప్రతిపాదన చేసిన మన్యం జిల్లా కలెక్టర్



**ప్రజాస్వామ్యం/అమరావతి, మార్చి 11** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వ్యవసాయ సాంకేతికతలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక కార్యాచరణను ప్రకటించారు. బుధవారం అమరావతిలో జరిగిన 6వ జిల్లా కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ ఆధునీకరణ, డ్రోన్ల వినియోగం మరియు నానో యూరియా ప్రోత్సాహంపై కలెక్టర్లతో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సదస్సులో మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి డ్రోన్ల వినియోగంపై ఒక వినూత్న ప్రతిపాదనను ముఖ్యమంత్రికి వివరించారు. టెలికాం రంగంలో 'జియో' ఏ విధంగానైతే తక్కువ ధరకు సేవలను అందించి ప్రజలను సాంకేతికత వైపు మళ్లించిందో, అదే తరహాలో డ్రోన్ సేవలను కూడా రైతులకు చేరువ చేయాలని కోరారు. చిన్న కమతాల రైతులకు (సగటున 1.2 ఎకరాలు) అవగాహన కల్పించేందుకు, ప్రారంభంలో కేవలం రూ. 50 వంటి అత్యల్ప ధరకే డ్రోన్ ద్వారా మందుల పిచికారీ సేవలు అందించాలని ప్రతిపాదించారు. దీనివల్ల కూలీల కొరత తీరడమే కాకుండా, పురుగుమందుల వృధా తగ్గి నేరుగా మొక్కలకే అందుతాయని, తద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు కీలక ఆదేశాలు, మార్గదర్శకాలు జారీచేశారు. గిరిజన ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలు డ్రోన్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా టెండర్లు పిలవాలని సూచించారు. సాధారణ యూరియా సబ్సిడీ భారాన్ని తగ్గించి, పర్యావరణ హితమైన, సమర్థవంతమైన నానో యూరియాను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి దీని సరఫరా కోసం ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే సాంకేతికత ఒక్కటే మార్గమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రోన్ల వినియోగం ద్వారా రైతులకు శ్రమ తగ్గి ఆదాయం పెరుగుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఈ డ్రోన్ పైలట్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు

# గిరిజన విద్యార్థులకు పదవ తరగతి పరీక్షా సామగ్రి పంపిణీ

### ధైర్యంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చిన జేసీ



**ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 11** : పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకానున్న గిరిజన విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో పరీక్షా సామగ్రి కిట్లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా యంత్రాంగం, ఐటిడిఏ సంయుక్త ఆధ్వర్యంలో ఐసీఐసీఐ బ్యాంక్ సౌజన్యంతో జిల్లాలోని గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో చదువుతున్న 1815 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్షా కిట్ల పంపిణీ కార్యక్రమం ఆయన ఛాంబరులో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ప్రత్యేక చొరవతో, గిరిజన విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కిట్ ద్వారా ప్రతి విద్యార్థికి అవసరమైన రైటింగ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, జ్యామెట్రీ బాక్స్ మరియు లాంగ్ స్కేలుతో కూడిన పూర్తిస్థాయి కిట్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. సి.ఎస్.ఆర్ నిధులతో ఉచితంగా కిట్లను అందజేసిన ఐసీఐసీఐ బ్యాంక్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. గిరిజన విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని, పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టి, మీ తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాంక్ రీజినల్ హెడ్ సత్యనారాయణ రెడ్డి, ఐటిడిఏ ఏపీఓ పి.మురళీధర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.విజయశాంతి, బ్యాంక్ ప్రతినిధులు, ఇతర అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువు ఒక్కటే జీవితాలకు వెలుగునిస్తుందని, జ్ఞానాన్ని పెంచుతుందని, పేదరికం నుంచి స్వేచ్ఛనిస్తుంది



**ప్రజాస్వామ్యం/ కొమరాడ/ మన్యం జిల్లా.. మార్చి 11:** లోని కొమరాడ మండలం దళాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సత్కార సభ లో బుధవారం సాయంత్రం శ్రీ సత్యా రావు ప్రసంగించారు.జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ప్రముఖులు ఇష్టం తో చదివి, కష్ట పడిన వారేనని ఆయన పేర్కొన్నారు.ఉన్నతాధికారి గా, పత్రికా విలేకరి గా తన సర్వీస్ లో కలుసుకున్న జాతీయ, అంత ర్జాతీయ నాయకులు, ప్రముఖులతో కలిగిన అనుభవాలను శ్రీ సత్యా రావు విద్యార్థులతో పంచుకున్నారు. ఇష్టం తో, లక్ష్యం వైపు చేరుకోవాలని ఆయన సూచించారుప్రాథమికోన్నత పాఠశాల స్థాయి లోనే ముగిసిపోవలసిన దళాయిపేట లో పూర్తి హైస్కూల్ స్థాయి కి ఎదగడం లో శ్రీ సత్యా రావు సహాయ, సహకారాలు మరువలేనివని, ముఖ్యంగా బాలికలు పెద్ద ఎత్తున ఉన్నత చదు వులు కు వెళ్లి, మంచి ఉద్యోగాల్లో స్థిర పడడానికి దోహదపడ్డారని పాఠ శాల మాజీ అధ్యాపకులు, కవి, ప్రముఖ కథా రచయిత శ్రీ గంటేడ గౌరు నాయుడు కొనియాడారుఎల్లుండి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి విద్యార్థులకు హాల్ టిక్కెట్లు, పెన్నులు, తదితర స్టేషనరీ ని శ్రీ సత్యా రావు, రాజాం మండలం గడిముడిదాం గ్రామం సర్పంచ్ ప్రతినిధి శ్రీ ఎల్ బీ పి నాయుడు తదితరుల చేతుల మీదుగా పంపిణీ చేయించారు.పాఠ శాల ఉపాధ్యాయులు శ్రీ సత్యా రావు ను ఉచిత రీతిన సన్మానించారు.

# అన్ని సంక్షేమ హాస్టళ్లకు నిరంతరాయంగా సిలిండర్ల సరఫరా జరగాలి

### జె.సి. సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

**ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 11** : జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, నివాస పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్.పి.జి సిలిండర్ల సరఫరాలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం తన కార్యాలయంలో జిల్లా సరఫరా అధికారి, బి.సి., ఎస్.సి., ఎస్.టి. సంక్షేమ శాఖల ఉప సంచాలకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించడంలో గ్యాస్ కొరత రాకూడదని, క్షేత్రస్థాయిలో సరఫరా స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా లోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, సంక్షేమ సంస్థలు మరియు హాస్టళ్లకు గ్యాస్ సిలిండర్లను నిర్ణీత సమయంలో సరఫరా చేయడానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు అవసరమయ్యే సిలిండర్ల సంఖ్య మరియు ప్రస్తుత సరఫరా స్థితిగతుల వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం ఏరోజుకారోజు కార్యాలయానికి నివేదించాలని అన్నారు. గ్యాస్ సరఫరాను పర్యవేక్షించడానికి మరియు ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించడానికి సివిల్ సప్లైస్ శాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని వివరించారు. సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు మరియు విద్యా సంస్థల నిర్వాహకులు ఎప్పటికప్పుడు నోడల్ అధికారితో సమన్వయం చేసుకొని, గ్యాస్ లోటు లేకుండా చూసుకోవాలని తెలిపారుఈ సమావేశంలో జిల్లా సరఫరా అధికారి, వివిధ శాఖల ఉప సంచాలకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఆతవ రోడ్లకు మహర్దశ



**ప్రజాస్వామ్యం/** వేపాడ మండలంలోని ఆతవ గ్రామం నుంచి భూమిరెడ్డిపాలెం వరకు రూ.2.40కోట్ల ఎన్ఆర్ఇజీఎస్ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే ఆతవ గ్రామం నుండి బాణాది గ్రామానికి మరో రూ.2.60 కోట్ల నిధులతో పనులు ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ శాఖ డిఇ తెలిపారు. ఇటీవల మండలంలో పలు రోడ్లు మరమ్మతులకు గురయ్యాయని, వర్షాకాలంలో మరింత ఇబ్బందులు పడుతున్నామని సింగరాయి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫేసీలో వినతి పత్రం అందించారు. స్పందించిన ఉన్నతాధికారులు ఆయా గ్రామాల్లో రోడ్లు వేసేందుకు నిధులు మంజూరు చేశారు. దీంతో పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించాలని అప్పారావు కోరారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SETPRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP)
Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022